తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
గురువారం
25 సెప్టెంబర్ 2025
పేజీలు : 8



## పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించడమే

# కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

✧ ఇందిరమ్మ నమూనా గృహమును ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 24 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇంటి పథకంలో భాగంగా బూర్గంపహాడ్ మండల ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా గృహమును ఎమ్మెల్యే పాయం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం పాయం ఇందిరమ్మ నమూనా గృహమును పరిశీలించి పేదవాడి సొంతింటి కలను సాకారం చేసుకునే మంచి అవకాశం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, దశల వారీగా పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించే బాధ్యత నేను తీసుకుంటానని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును అందించేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఇందిరమ్మ నమూనా గృహమును



ఈరోజు ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమని, పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలియజేశారు. నియోజకవర్గానికి 3500 మంజూరు అవ్వగా పేదలకు ఎక్కువగా ఉన్న నియోజకవర్గం కనుక మరొక 1000 ఇల్లు అదనంగా మంజూరు చేయాలని రెవిన్యూ మినిస్టర్, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని కోరగా మరో వేయి ఇండ్లు మంజూరు చేశారని ఈ సందర్భంగా తెలియపరిచారు. ప్రభుత్వ అధికారులు నిర్దేశించిన



## నేడు కల్లూరులో మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే రాగమయి, పర్యటన

**కల్లూరు సెప్టెంబర్ 24 (జనంసాక్షి):**
మండల కేంద్రంలో కల్లూరులో గురువారం ,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టారాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్ పర్యటించనున్నారని బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి ప్రకటన విడుదల చేశారు . ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని కల్లూరులో ఉదయం 10 గంటల 45 నిమిషాలకు షాదీఖాన్ శంకుస్థాపన. 11:గంటల15 నిమిషాలకు నూతన లైబ్రరీలైబ్రరీ బిల్డింగ్ నిర్మాణానికి శంకుస్థాపన, ఉదయం 11:30 గంటలకు గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు యూనిఫామ్స్ , టెస్ట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం12:00 గంటలకుకల్లూరు వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్, నాయకులు,, అభిమానులు అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సంసిద్ధం కావాలి

### అక్టోబర్ మొదటి వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండాలి

### ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పత్తి కొనుగోలు చేయాలి :జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
అక్టోబర్ మొదటి వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లో 2025-26 ఖరీఫ్ ధాన్యం కొనుగోలుపై సన్నద్ధత సమావేశాన్ని నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ ఖరీఫ్ కు సంబంధించి గ్రేడ్ ఏ ధాన్యానికి క్వింటాకు రూ.2389, సాధారణ రకానికి రూ.2369 మద్దతు ధరను ప్రకటించిందని, సన్నరకం ధాన్యానికి క్వింటాకు రూ.500 అదనంగా బోనస్ ను ప్రకటించినట్లు వెల్లడించారు. ఈ సంవత్సరం సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా పది లక్షల 30 వేల 868 మెట్రిక్ టన్నుల దాన్యం ఉత్పత్తి రాగలదని అంచనా వేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 430880 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనేందుకు ప్రణాళిక రూపొందించాలని వివిధ ప్రభుత్వ ఏజెన్సీలను ఆదేశించారు. మిగిలిన ధాన్యా న్ని మిల్లర్లు, ట్రేడర్ల ద్వారా కొనుగోలు చేసేందుకు ఆస్కారం ఉన్నట్లు వెల్లడించారు. అక్టోబర్ 20



నుంచి ధాన్యం వచ్చేందుకు ఆస్కారం ఉన్నందున అక్టోబర్ మొదటి వారంలోనే జిల్లా వ్యాప్తంగా నిర్దే శించిన 336 ధాన్యం కొనుగోలు కేంద్రా లను ప్రారంభించేం దుకు సంసిద్ధంగా ఉండాలని ఐకెపి, పిఎసిఎస్, సివిల్ సప్లై తదితర శాఖల అధికారులను ఆదేశించారు. గత సంవత్సరం ఖరీఫ్ లో జిల్లాలో 118681 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యాన్ని, 107501 మెట్రిక్ టన్నుల దొడ్డు దాన్యాన్ని మొత్తం రెండు లక్షల ఇరవై ఆరువేల 182 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని,రబీలో 337 747 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.ధాన్యం కొనుగోలుకు కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, మండలాల వారిగా వచ్చే ధాన్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేయాలన్నారు. సన్నధాన్యానికి, దొడ్డు ధాన్యానికి వేరు వేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి ఏ గ్రామంలో ఏ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారో మిగతా 2లో

## సబ్ జూనియర్స్ కబడ్డీ పోటీలకు

# జిల్లా జట్టు ఎంపిక



**కోదాడ, సెప్టెంబర్ 24( జనంసాక్షి):**
తెలంగాణా రాష్ట్ర స్థాయి 35వ సబ్ జూనియర్స్ కబడ్డీ పోటీలకు సూర్యాపేట జిల్లా కబడ్డీ బాల, బాలికల జట్లు ఎంపిక చేశారు. సెప్టెంబర్ 25 నుండి 28 వరకు తెలంగాణా రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిజామాబాదు జిల్లా మక్తల్ లో జరగనున్న పోటీలకు జిల్లా జట్లు ఎంపిక చేసినట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు అల్లం ప్రభాకర్ రెడ్డి , నామా నరసింహ రావు ఒక ప్రకటన లో తెలిపారు. గత వారం రోజుల నుండి శ్రీ వైష్ణవి స్కూల్ కోదాడ లో బాల బాలికలకు అసోసియేషన్ ఆధ్వర్యంలో కోచింగ్ అందించారు తదుపరి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసారు . ఎంపికైన క్రీడాకారుల వివరాలు

**బాలుర జట్టు**

బి.వినయ్ (సూర్యాపేట )
వి. వరుణ్ (నేరేడుచర్ల )
బి. దుర్గ ప్రసాద్ (జానపహాడ్ )
జీ. సాయిరాం (పెనపహాడ్ )
జె. ఆనంద్ (హుజుర్నగర్ )
పి. శివ (అమరారం )
న్. విష్ణు (నూతనకల్ )
ర్. దినేష్ (నూతనకల్ )
టి. వినయ్ (మాధవరాయిని గూడెం )
జి. యాగ్నేష్ (రంగపురం )
బి. వినయ్ (వెల్లటూరు ) మిగతా 2లో

# పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

## ఇందిరమ్మ నమూనా గృహమును ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం..

కొలతలు మేరకు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు వీలైనంత త్వరగా ఇంటి నిర్మాణా పనులు పూర్తి చేసుకోవాలని తెలియజేశారు. పినపాక నియోజకవర్గంలోనీ అర్హులైన ప్రతి పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లును దశలవారీగా అందరికీ మంజూరు చేస్తానని తెలిపారు. అనంతరం ఇందిరమ్మ నమూనా గృహం ప్రాంగణంలో ఎమ్మెల్యే పాయం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ప్రసాద్, ఎంపీడీవో జమలా రెడ్డి, ఏవో శంకర్, ఏ ఈ సందీప్, ఎం పి ఓ బాలయ్య, ఏ పీ ఓ శ్రీ లక్ష్మి,



ఏఈ (హౌసింగ్) సత్యా, ఎంఈఓ ఎదు సింహరాజు, ప్రభుత్వ అధికారులు, మాజీ ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, క్రైపు శ్రీనివాసరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ భజన



సతీష్, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, మండల కాంగ్రెస్ నాయకులు భజన ప్రసాద్, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సంసిద్ధం కావాలి

స్పష్టంగా తెలియజేస్తూ ముందే ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. గత సంవత్సరం కన్నా తక్కువగా కొనుగోలు కేంద్రాలు ఉండడానికి వీలు లేదని,ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు విషయమై వెంటనే డిఆర్డిఓ, డిసిఓ,జిల్లా వ్యవసాయ అధికారి, మెప్మా అధికారులు తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయా కేంద్రాలలో ఏర్పాట్లపై సమీక్షించాలని చెప్పారు. జిల్లా వ్యవసాయ అధికారి ఆయా మండలాలు ,గ్రామాల వారీగా వచ్చే దాన్యంపై ప్రణాళిక రూపొందించాలన్నారు. గతంలో తప్పు చేసిన కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు ఎట్టి పరిస్థితులలో ఈ ఖరీఫ్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కేటాయించవద్దని ఆదేశించారు. ధాన్యం కొనుగోలులో ఎవరైనా తప్పు చేస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్లు, దాన్యం శుభ్రపరిచే యంత్రాలు, తూకం వేసే యంత్రాలు, గన్ని బ్యాగులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు ఈ సంవత్సరం కోటి 77 లక్షల 2 వేల గన్ని బ్యాగులు అవసరం కాగా, గోడౌన్లలో అందుబాటులో ఉన్న గన్ని బ్యాగులువాడినవి కాకుండా మొత్తం 4310610 గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని, ఇంకా 6461390 గన్ని బ్యాగులు అవసరం ఉన్నాయని అధికారులు జిల్లా కలెక్టర్ తెలిపారు.ధాన్యం రవాణాకు ఎలాంటి సమస్య రాకుండా ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ చర్యలు తీసుకోవాలని, ఇందుకుగాను వెహికల్ మానిటరింగ్ సెల్ ను ఏర్పాటు చేయాలన్నారు.ఈ సెల్ లో ట్రాన్స్ పోర్ట్ , పౌరసరఫర, జిల్లా మేనేజర్ ట్రాన్స్ పోర్ట్ కాంటాక్ట్ తో సహా అందరు ఉండేలా ఏర్పాటు చేసి ప్రతిరోజు ఏ వాహనం ఎక్కడ వెళ్తుందో మానిటర్ చేయాలని, ప్రతిరోజు తనకు వివరాలను పంపించాలని ఆదేశించారు.రైతులు నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా ముందే అవగాహన కల్పించాలని చెప్పారు.అదనపు కలెక్టర్ సీతారామరావు మాట్లాడుతూ మిల్లర్లు 2025- 26 ధాన్యం కొనుగోలు సందర్భంగా బ్యాంకు గ్యారంటీలను తప్పనిసరిగా ముందే ఇవ్వాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు అవసరమైన మౌలిక సదుపాయాలను ముందే సిద్ధం చేసుకుని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, ఒకసారి ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన తర్వాత పూర్తి బాధ్యత ఆ కొనుగోలు కేంద్రం ఇన్చార్జిదేనని అన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడిసిపోకుండా, ఇతర ఇబ్బందులు కాకుండా కొనుగోలు కేంద్రం ఇన్చార్జి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో 2025-26 సంవత్సరానికి గాను పత్తి కొనుగోలుపై సమీక్షించారు.ఈ సంవత్సరం 83927 క్వింటాళ్ల పత్తి కొనుగోలుకు రానుందని, ప్రభుత్వం పత్తికి క్వింటాలు కు 8110 రూపాయల మద్దతు ధర ప్రకటించిందని,జిల్లాలో 6 కోనుగోలు కేంద్రాలు ఉన్నాయని,గత సంవత్సరం 3033689 క్వింటాళ్ల కొనుగోలు చేశామని సీసీఐ అధికారి,మార్కెటింగ్ అధికారులు కలెక్టర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పత్తి రాకను బట్టి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్లాట్ బుకింగ్ ప్రకారం షెడ్యూల్ తయారు చేయాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి మార్కెటింగ్ అధికారులు సమావేశాన్ని నిర్వహించి షెడ్యూల్ రూపొందించాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిన్నింగ్ మిల్లులో ఎలాంటి ప్రమాదం జరగకుండా రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల జిల్లా అధికారి మోహన్ బాబు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాము, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, డిఆర్డిఓ పిడి అప్పారావు, జిల్లా కోపరేటివ్ అధికారి పద్మ ,జిల్లా మార్కెటింగ్ అధికారి సతీష్, లీగల్ మెట్రోలజీ అధికారి చిట్టిబాబు, ట్రాన్స్ పోర్ట్ అధికారులు ప్రకాష్ రెడ్డి, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జికి ఇరువైపులా సిసి రోడ్డు నిర్మించాలి

## సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం

**రామన్నపేట, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):**



మండలంలోని శోభనాద్రిపురం గ్రామంలో ఆసిఫ్ నహర్ బ్రిడ్జిపై ఇరువైల రోడ్డు నిర్మాణం చేసి ప్రజల సమస్య పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో బ్రిడ్జి వద్ద నిరసన తెలిపి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం నూతన బ్రిడ్జి నిర్మాణం చేసి ఇరువైపులా సీసీ నిర్మాణం చేయకపోవడంతో పోసిన మట్టి పూర్తిగా కొట్టుకుపోయి రోడ్డు మొత్తం గుంతల మయంగా మారిందని అన్నారు. నూతన బ్రిడ్జి నిర్మాణం చేసినా మళ్లీ పాత బ్రిడ్జి నుండే పోవాల్సి వస్తుందని ప్రమాదకరంగా మూలమలుపు ఉండడంతో ప్రయాణాలు ఇబ్బందిగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. గతం నుండి అధికార యంత్రాంగానికి ప్రజలు విన్నవించినా, నిరసన కార్యక్రమాలు చేసినా పట్టించుకోవడంలేదని వెంటనే ప్రజల సమస్య దృష్టిలో పెట్టుకొని ఇరువైపులా సిసి రోడ్డుకు నిధులు విడుదల చేసి రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యురాలు బొడిగ రజిత, శాఖా కార్యదర్శి గోగు లింగస్వామి, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు బొడిగె వెంకటేశం, మాజీ వార్డు సభ్యులు ఎర్ర సాయిలు,జంగిలి కుమార్, ముక్కామల మచ్చగిరి, ఎర్ర బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# 330 కెవి విద్యుత్ లైన్ ఊరి చివర నుండి వేయాలని

## ఏ డి ఈ కి వినతి

రామన్నపేట, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):
రామన్నపేట నుండి అర్రూరు వరకు ఏర్పాటుచేయబోతున్న ప్రతిపాదిత 330 కె.వి విద్యుత్ లైన్ స్థానిక సుభాష్ విగ్రహం నుండి పట్టణం మీదుగా ఏర్పాటు చేయవద్దని, గతం లో ఉన్న ప్రతిపాదన సబ్ స్టేషన్ నుండి సింగిల్ విండో కార్యాలయం వెనకభాగం నుండి నీర్నెంముల రోడ్డు వరకు ఏర్పాటుచేయాలని, పట్టణం మీదుగా ఇప్పటికే రోడ్డు ఇరుకుగా ఉన్నందున పెద్ద పెద్ద టవర్ల నిర్మాణంతో ఇండక్షన్ వచ్చే ప్రమాదం ఉందని,ఎట్టి పరిస్థితుల్లో పట్టణం మీదుగా విద్యుత్ లైన్ వద్దని రామన్నపేట వర్తక వ్యాపార సంఘం తరపున స్థానిక విద్యుత్ శాఖ ఏడిఈ, స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి లకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు కన్నెకంటి వెంకటేశ్వరచారి, ప్రధాన కార్యదర్శి వహీద్ సంఘం ప్రతినిధులు ఇతరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సాంప్రదాయ ప్రతీక బతుకమ్మ పండుగ

**ఖమ్మం, (జనంసాక్షి) :**

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ బతుకమ్మ సంబరాలు పోస్టర్ ను ఖమ్మం జిల్లా కలెక్టర్ దూరిశెట్టి అనుదీప్ ఆవిష్కరించారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని గెజిటెడ్ అధికారులు బతుకమ్మ పండుగను సంబరంగా జరుపుకోవాలని మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా విభాగానికి ఖమ్మం జిల్లా నుండి ఎన్నికైన శ్రీమతి పి సుధ రాణి, వైస్ కో చైర్ పర్సన్, శ్రీమతి గంగవరపు ఉషశ్రీ వైస్ చైర్ పర్సన్, శ్రీమతి విజయ కుమారి, వైస్ చైర్ పర్సన్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, ట్రెజరర్ కొండపల్లి శేషు ప్రసాద్, టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సూరంపల్లి రాంబాబు, మహిళ గెజిటెడ్ అధికారులు సరళ, ఉదయశ్రీ, స్వాతి, లావణ్య, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# బాప్టిస్ట్ మెడికల్ మిషన్ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం



**నేరేడుచర్ల (జనంసాక్షి)**
బాప్టిస్ట్ మెడికల్ మిషన్ క్లినిక్ ఉప్పుల లేవీ పంతులు సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ దిర్శించర్ల వారి ఆధ్వర్యంలో ప్రముఖ అపోలో ఆస్పత్రి వైద్య నిపుణులు డాక్టర్ రాపోలు కరుణాకర్, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రాపోలు హేప్సీబా ఆధ్వర్యంలో గుండె ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మండల తాసిల్దార్ సురగి సైదులు గౌడ్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో గుండె జబ్బుల మీద అవగాహన కల్పించి ప్రజలకి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేయడం చాలా గొప్ప విషయమని కొనియడారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రాపోలు నరసయ్య, పాస్టర్స్ ఏ అబ్రహం, స్థానిక సంఘ కాపరి పల్లె శ్యామ్ డేవిడ్,చర్చ్ సెక్రటరీ పి రమేష్, ఎం రవి, కోటా నాగయ్య, కె వెంకన్న ,పి వెంకన్న,ఆర్ శేఖర్,ఎన్ శ్రీను,పి సుధాకర్, కే అనిల్, ఎం సంపత్,ఎం సిద్దు, ఎన్ సతీష్, అజయ్ మరియు ఏఎంసి డైరెక్టర్ పడిగపాటి సైదిరెడ్డి, కర్నె సైదిరెడ్డి, జి వీరస్వామి, గోపాల్ రెడ్డి, ఎం.వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# యువత భక్తి మార్గంలో నడిచి మన సంప్రదాయాన్ని కాపాడుకోవాలి

## మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి



**రామన్నపేట, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):**
యువత భక్తి మార్గంలో నడిచి మన సంప్రదాయాన్ని కాపాడుకోవాలని మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని వెల్లంకి గ్రామంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మార్కండేయ కాలనీలో ప్రతిష్టించిన దుర్గాదేవి విగ్రహం వద్ద కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు కుటుంబ సభ్యులతో కలిసి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు లోను కాకుండా భక్తి మార్గమును పెంచు కోవాలని, దేశభక్తిని పెంపొందించు కోవాలని సూచించారు. కార్యక్రమంలో పున్న వెంకటేష్, పిట్ట మహేందర్ రెడ్డి, ఈడం శ్రీనివాస్, మాదూరి ప్రభాకర్ రావు ఎడ్ల మల్లా రెడ్డి, వరికుప్పల భాస్కర్, వరికుప్పల కాశీరం, మండల నర్సింహా, రమేష్ సింగ్, దిక్షిత్ రెడ్డి,దుర్గాదేవి మండప ఉత్సవ కమిటీ అధ్యక్షులు రుద్ర ఉమాపతి, కమిటీ సభ్యులు కొంపెల్లి ఆనంద్, మిరియాల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని 36వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఫారుఖ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని డి మార్ట్ వెనుక శ్రీనివాస కాలనీలో సూర్య సేన యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత నవరాత్రుల మూడో వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద జటంగి రవి రమణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.దానాలన్నింటిలో అన్నదానం గొప్పదని అన్నారు.దుర్గామాత ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మురళి, మహేష్, రాకేష్, సందీప్, నాగేశ్వరరావు, బూర రాములు, పృథ్వి, నాగయ్య, సతీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం



**మునుగోడు సెప్టెంబర్ 24 (జనంసాక్షి):**
మునుగోడు మండల పరది కల్వలపల్లి గ్రామ పంచాయతీలోనీ అంగన్వాడి కేంద్రంలో మంగళవారం రోజున నిర్వహించిన పోషణ మాసం లో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం నాగమణి హాజరై మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు, తల్లులకు పోషకాహారం గురించి మాట్లాడుతూ గ్రామంలో లభించే ఆకుకూరలు, కూరగాయలు, సీజన్లో లభించే పండ్లు మరియు చిరుధాన్యాల మిల్లెట్స్, వంటివి తీసుకోవడం వలన రక్తహీనత రాకుండా నివారించవచ్చని గర్భిణీ స్త్రీలకు,పిల్లల ఎదుగుదలకు ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు.

## వెంపటిలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

**తుంగతుర్తి సెప్టెంబర్ 24 (జనంసాక్షి)**
మండల పరిధిలోని వెంపటి గ్రామంలో గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు శివ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కామినేని ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ మేరకు గ్రామస్తులకు వైద్య సిబ్బంది వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు.గ్రామస్థులు పెద్దఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొమ్ము జోహార్, టీ.పీసీసీ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ రామడుగు నవీన్ చారి, గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు మాదర బోయిన రవి, గ్రామ కాంగ్రెస్ నాయకులు సుధగాని రాజయ్య,అబ్బగాని సత్యనారాయణ, బాష బోయిన వెంకన్న , సగ్గం నర్సయ్య , బోల్ల నర్సయ్య, పులుగుజ్జ నర్సయ్య , గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్, వేణు వర్మ,నవీన్,మురళి,గ్రామ పెద్దలు గుండగాని అంజయ్య,ఐత రాజు అంజయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా డాక్టర్ నెమ్మాది ఉపేందర్

**మునగాల, సెప్టెంబర్ 24(జనంసాక్షి):**
తెలంగాణ సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ (కార్యనిర్వాహక అధ్యక్షులు) గా మండల పరిధిలోని తాడువాయి గ్రామవాసి, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల తాడువాయి తండా ప్రధానోపాధ్యాయులు, మునగాల మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2025 గ్రహీత డాక్టర్ నెమ్మాది ఉపేందర్ ఏకగ్రీవంగా ఎన్నికైన్నారు. మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ స్ఫూర్తి భవన్ లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొంపెల్లి బిక్షపతి, రాష్ట్ర అధ్యక్షులు యానాం విజయ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇటికాల రవీందర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేడే రామకృష్ణ, రాష్ట్ర కోశాధికారి ఉదావత్ లచ్చిరామ్ నాయక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బొడ్డు హుస్సేన్ గార్ల ఆధ్వర్యంలో, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మంగళపల్లి అయోధ్య, ప్రధాన కార్యదర్శి కాంపాటి ఉపేందర్, గౌరవ అధ్యక్షులు నామా నాగయ్య గార్ల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విద్యార్థి దశ నుండే పూలే, అంబేద్కర్, కాన్షిరాం సిద్ధాంతాలను పునికిపుచ్చుకున్న డాక్టర్ ఉపేందర్ ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం నాయకుడిగా, బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకుడిగా, ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా జరిగిన అనేక విద్యార్థి ఉద్యమాలలో చురుకైన పాత్రను పోషించారు. ఆ తదుపరి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులుగా, డివిజన్ అధ్యక్షులుగా, జిల్లా ఉపాధ్యక్షులుగా పని చేసి తనదైన పాత్ర పోషించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలలో విద్య



నభ్యసించేఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ, బడుగు బలహీన, బహుజన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యని అందించుటకు, అదేవిదంగా ఉపాధ్యాయుల సమస్యల పరిస్కారం కై తన వంతు కృషి చేస్తాను అని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉపేందర్ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



## లక్ష్మీ పారా మెడికల్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని లక్ష్మి పారా మెడికల్, తిరుమల స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినీలు సేకరించిన తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి ఒక చోట చేరి కోలాటాలతో నృత్యాలు చేస్తూ పాటలు పాడారు.అనంతరం మిని ట్యాంక్ బండ్ సద్దుల చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేశారు.అనంతరం కళాశాల కరస్పాండెంట్ శాతరాజుపల్లి రాము మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపమైన బతుకమ్మ గొప్పతనం విద్యార్థులకు తెలిసేలా ప్రతి సంవత్సరం గత పదేళ్ళుగా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చిలువేరు రమేష్, కంచర్ల రాము, అధ్యాపకులు సరిత, హుస్సేన్, దీపిక, అనూష, కల్యాణ్, ఉపేంద్ర, ఉపేందర్, మమత తదితరులు పాల్గొన్నారు.

### బచ్చు తిరుమల రావుకు నివాళులర్పించిన మాజీ మంత్రి

**తుంగతుర్తి, సెప్టెంబర్ 24,(జనంసాక్షి)**
మండల కేంద్రానికి చెందిన బచ్చు తిరుమల రావు అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందాడు. కాగా బుధవారం విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ఆయన నివాసానికి చేరుకొని తిరుమల రావు భౌతిక దేహానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు తో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగానీ రాములు గౌడ్, తునికి సాయిలు, గాజుల యాదగిరి, గుండ గాని దుర్గయ్య, మాజీ జెడ్పిటిసి తాటి విజయమ్మ, గోపగాని రమేష్, శ్రీనివాస్, తడకమల్ల రవికుమార్, వీరోజి, గుడిపాటి వీరయ్య, గునీగంటి యాదగిరి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## టీపీసీసీ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్గా రామడుగు నవీన్



**తుంగతుర్తి సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** టీపీసీసీ సోషల్ మీడియా సూర్యాపేట జిల్లా కోఆర్డినేటర్ గా రామడుగు నవీన్ నియామకం అయ్యారు. ఈ మేరకు టీపీసీసీ స్టేట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పెట్టెం నవీన్ మంగళవారం అధికారికంగా నియామక పత్రాన్ని విడుదల చేశారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెలుగుపల్లి గ్రామానికి చెందిన రామడుగు నవీన్ గత దశాబ్ద కాలంగా సూర్యాపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి క్రియాశీలకంగా సేవలందిస్తున్నారు, ప్రస్తుతం ఆయన తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా ఉన్నారు తన నియామకానికి సహకరించిన టీపీసీసీ స్టేట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పెట్టెం నవీన్ కు, అలాగే మాజీ మంత్రి రాంరెడ్డి దామోధర్ రెడ్డి ,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్. టీపీసీసీ సభ్యులు గుడిపాటి నర్సయ్యకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వేదికగా మరింత మెరుగైన సేవలు అందిస్తానని అన్నారు.

# అన్నదానం మహా పుణ్యకార్యం

### దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి

### బండారు కవిత అమరేందర్ రెడ్డి

**కోదాడ, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):**
దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని సర్వేజనా ఫౌండేషన్ వ్యవస్థాపకులు బండారు కవితా అమరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని నయా నగర్ లో దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా కవితా,అమరేందర్ రెడ్డి దంపతులు దాతలుగా సుమారు 2000 మంది భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసి దంపతులు స్వయంగా వడ్డించి ప్రారంభించారు. అన్నదానాలు పుణ్యకార్యమని , ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఉంటుందన్నారు. సర్వేజనా ఫౌండేషన్ ద్వారా ఆధ్యాత్మిక సామాజిక విద్యాసంబంధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు దుర్గామాతకు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమాల్లో రామినేని శ్రీనివాసరావు దంపతులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్త బాణాల వసంత వెంకటరెడ్డి, నయా నగర్ శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు వేద పండితులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



ఈనెల 26న జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగే

# ఆమరణ దీక్షకు సంపూర్ణ మద్దతు



**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా కే.వి. కృష్ణారావు**

**ఖమ్మం , సెప్టెంబర్ 24 (జనంసాక్షి)** ఖమ్మం కలెక్టరేట్ ధర్నాచౌక్ వద్ద సెప్టెంబర్ 26వ తేదీన జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదేపల్లి కృష్ణమాచారి పర్యవేక్షణ లో ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ బి సి లకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్ ఖచ్చితంగా అమలు చేయాలని కోరుతూ ఆమరణ నిరాహార దీక్ష చేపట్ట నున్నారు. ఈ దీక్షకు సంపూర్ణ మద్దతు తెలుపు తున్నట్లు తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా కే.వి.కృష్ణారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కామారెడ్డి బి.సి.డిక్లరేషన్ సభలో బి.సి.లకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తామని వాగ్దానం చేసిందని , దానికి అనుగుణంగానే కాంగ్రెస్ పార్టీ అధికారామ్ లో కి వచ్చాక అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వం కి పంపింది . రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో 42 % రిజర్వేషన్ ను అమలు జరిగేలా చూడాలని ఏవిధమైన అడ్డం కులు వచ్చినా వాటిని కాంగ్రెస్ పార్టీ పరిష్కరించి ఇచ్చిన మాటను ఖచ్చితంగా నిలబెట్టుకోవాలని , ఆ దిశగా అడుగులు వేయాలని డిమాండ్ చేశారు. బి.సి.ల స్థానిక సంస్థల రిజర్వేషన్ కోసం ఆమరణ దీక్షకు పూనుకోవటమనేది చాలా గొప్ప విషయం అని అన్నారు. ఈ కార్య క్రమాన్ని ఖమ్మం జిల్లాలో ఉన్న అన్ని బి.సి. సంఘాలు పార్టీల కి అతీతంగా బీసీలు అందరూ మద్దతు ఇచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ క్రమంలో జాతీయ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదేపల్లి కృష్ణమాచారి , తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య , మహాత్మా జ్యోతిబా ఫూలే ఐడి యాలజీ సొసైటీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పెళ్ళూరి విజయకుమార్ , తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షు రాలు రెడ్డబోయిన వరలక్ష్మి , కామని అనంత లక్ష్మి , జాతీయ బీసీ సంషేమ సంఘం ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లారావు గౌడ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణ , టౌన్ అధ్యక్షు డు మల్లికార్జున్ , జిల్లా యూత్ అధ్యక్షుడు కూరపాటి సతీష్ , టౌన్ మహిళా అధ్యక్షురాలు గాజుల శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆదేశాలు లెక్క చేయని ప్రయివేటు పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

**బిఆర్ఎస్ నాయకుడు రాపోలు నవీన్ కుమార్**

**నేరేడుచర్ల (జనంసాక్షి) :** దసరా సెలవుల్లో విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తే ఊరుకోమని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ అన్నారు. బుధవారం నేరేడుచర్ల మున్సిపాలిటీలో ప్రభుత్వ ఆదేశాలు లెక్క చెయ్యకుండా ప్రయివేటు తరగతులు నిర్వహిస్తున్న శ్రీచైతన్య టెక్నా స్కూల్ ను సందర్శించి, మాట్లాడుతూ.తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు ఈనెల 21నుండి అక్టోబర్ 3 వరకు దసరా సెలవులు ప్రకటించారన్నారు.కానీ ప్రభుత్వ ఆదేశాలను లెక్కచేయకుండా ఇష్టానుసారంగా క్లాసులు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య స్కూల్ పై చర్యలు తీసుకోవాలన్నారు.వీటి మీద దృష్టి పెట్టకుండా మండల విద్యాధికారి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.దసరా సెలవులలో ప్రైవేట్ క్లాసులు నిర్వహిస్తున్న స్కూల్ గుర్తింపు ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ నియోజకవర్గ ఇంచార్జి పల్లెపంగ నాగరాజు,నాయకులు పెరుమాళ్ళ సతీష్ ఇంజమూరి రాజేష్,షేక్ ఇంతియాజ్,కనుకు జోసెఫ్,బన్నీ, శివ,భరత్,తదితరులు పాల్గొన్నారు.

## సబ్ జూనియర్స్ కబడ్డీ పోటీలకు

# జిల్లా జట్టు ఎంపిక

న్. గోపిచంద్ (నేరేడుచర్ల )
డి. మిథున్ (నడిగూడెం )
నాగ సేన రెడ్డి (చింతలపాలెం )
కోచ్ :ఉదయ్ కిరణ్
మేనేజర్ :మాధవ్ రెడ్డి

**బాలికల వివరాలు**

ఏ. దివ్య (అప్పనపేట )
న్. వర్షిత,వైష్ణవి,రేవతి, దీక్షిత (నామవారం )
ఎం. కీర్తిక (మేళ్లచెరువు )
ల్. రాజశ్రీ (గడ్డిపల్లి )
స్. శశిరేఖ (రాఘవాపురం )
%ంఎ%. అక్బరి (కోదాడ )
కె. రోహిణి (గణపవరం )
బి. అక్షర (మట్టంపల్లి )
గ్యానశ్రీ (చింతలపాలెం )
డి. శ్రీవల్లి (చీవేమ్ముల )
ఎం. ఇందు (దూపహాడ్ )
కోచ్ :కోటేశ్వరరావు
మేనేజర్ :లక్ష్మిరాజ్యం
వ్యవహరింనుంచనుట్లు వారు తెలిపారు.

## పులగం బండ తండాలో పోషణ మాస కార్యక్రమం

**పుట్టిన బిడ్డలకు తప్పనిసరిగా ముర్రుపాలు తాగించాలి**

**ఐసీడీసీ సూపర్వైజర్ యన్. రాజ్యలక్ష్మి**

**నేరేడుచర్ల( జనంసాక్షి):** బిడ్డ పుట్టిన వెంటనే మొట్టమొదటగా వచ్చే పసుపు పచ్చని చిక్కటి పాలని తప్పనిసరిగా బిడ్డకు తాగించాలని ఐసిడిసి సూపర్వైజర్ యన్. రాజ్యలక్ష్మి అన్నారు. బుధవారం నేరేడుచర్ల మండలం పులగంబండ తండాలో పోషణ మాస కార్యక్రమం నిర్వహించారు. పోషణ మాసంలో ముర్రుపాల ప్రాముఖ్యత గురించి వివరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు అందిస్తే,అదే మొదటి టీకాగా బిడ్డని అనేక వ్యాధుల నుంచి కాపాడుతుందన్నారు. కేవలం 6 నెలల వరకు తల్లిపాలు మాత్రమే పట్టించా లన్నారు. తల్లి పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకున్నట్టయితే బిడ్డకి సరిపడా పాలు వస్తాయని తెలియజేశారు.అనంతరం పోషణ ప్రతిజ్ఞ మరియు ర్యాలీ నిర్వహించి, 6 నెలలు నిండినటువంటి తన్విశ్రీకి అన్నప్రాసన కార్యక్రమం జరిపించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అరుణ శ్రీ, గర్భిణీ స్త్రీలు,పిల్లల తల్లులు, అంగన్వాడి టీచర్ సైదమ్మ,ఆయా కమిలి తదితరులు పాల్గొన్నారు.



## పిల్లలు ఆరోగ్య వంతులుగా ఉండాలి



**మునుగోడు సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** పిల్లలు ఆరోగ్య వంతులుగా ఉండాలంటే తల్లి తగిన పోషకాహారం తీసుకోవడం అవసరం. మునుగోడు మండల పరిధి కొరటికల్ గ్రామంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి జి శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పోషకాహారాలు తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్య వంతులుగా పుడతారని చిన్నపిల్లలకు పోషక విలువలు కలిగిన పదార్థాలు పెట్టాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లల తల్లుల చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పద్మ అంగన్వాడి టీచర్లు అండాలు,సుజాత యాదమ్మ,ఆయాలు మారెమ్మ పద్మ,ఆశా కార్యకర్తలు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ అనుకూలిస్తే జడ్పిటిసి అభ్యర్థిగా డాక్టర్ వేమూరి




**మునగాల, సెప్టెంబర్ 24(జనంసాక్షి):** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ అనుకూలిస్తే మునగాల మండల జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని మండల పరిధిలోని నరసింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ తన అభిప్రాయాన్ని బుధవారం మీడియాతో పంచుకున్నారు. గత 15 ఏళ్లుగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారని, అలాగే క్రీడా ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతుగా కృషి చేశానని, తమ గ్రామంలో జరిగే కోదండరామస్వామి కళ్యాణము సందర్భంగా గత 15 ఏళ్లుగా పేదలకు ఉచిత వస్త్రదానం కార్యక్రమం నిర్వహిస్తూ వివిధ గ్రామాలలో ఉన్న పేదలకు వృద్ధులకు వికలాంగులకు దాతల సహకారంతో ఉచితంగా పంపిణీ చేశామని, గతంలో పెన్షన్లు అర్హులైన వారికి ప్రతినెల 200 రూపాయల చొప్పున మూడు సంవత్సరాల పాటు అందించామని, అదేవిధంగా మండల పరిధిలోని వివిధ దేవాలయాలలో కళ్యాణం సందర్భంగా ఆయా గ్రామాల పరిధిలో ఉన్న పేదలకు ఉచిత వస్త్రధారణ కార్యక్రమం నిర్వహించామని, గతంలో ఉమ్మడి ఆకుపాముల గ్రామపంచాయతీ వార్డు సభ్యుడిగా ఉండి ఉమ్మడి గ్రామపంచాయతీ లో అభివృద్ధికి తన వంతు కృషి చేశానని, వార్డు మెంబర్ల ఫోరం మండలఅధ్యక్షుడిగా తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేశానని, అలాగే గ్రామాలలో ఉన్న సమస్యలపై నిత్యం పోరాటం చేస్తూ అన్యాక్రాంతమైన దేవాలయ భూములు ఆక్రమణకు గురైన ఇతరత్రా భూములు కాపాడడానికి ఎన్నో రకాల వినూత్న కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించడంలో ప్రత్యేక కృషి చేశారని, ఇలా గ్రామ మండల నియోజకవర్గస్థాయి సమస్యల పరిష్కారం కోసం నిత్యం పరితపిస్తూ గ్రామ అధికారులు గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధి నుంచి మొదలుకొని రాష్ట్రస్థాయి అధికారుల నేతల వరకు సమస్యలను తీసుకువెళ్లడం, కరోనా లాంటి విపత్కర సమయాల్లో బాధితులకు అండగా నిలవడం, కవులను కళాకారులను రచయితలను రైతులను విద్యార్థినీ విద్యార్థులను గ్రామపంచాయతీ సిబ్బంది, వివిధ రకాలుగా క్షేత్రస్థాయిలో పనిచేసేవారిని సన్మానించడం, అనాధలకు వృద్ధులకు మానసిక వికలాంగులకు ఆపన్న హస్తం అందించడం, నేషనల్ హైవే 65 పై జరిగే ప్రమాదాలను అరికట్టడానికి ప్రభుత్వాలు అధికారులు దృష్టికి తీసుకు వెళ్లడం, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత మద్యం మత్తుకు బానిసలు కాకుండా మోటివేషన్ చేయడం, పిల్లలు కన్న తల్లిదండ్రులను వృద్ధాప్యంలో కంటికి రెప్పలా కాపాడేలాగా చైతన్యం చేయడం, ఇలా సమాజ హితం కోసం సనాతన ధర్మం కోసం నిత్యం పరితపించే సామాన్య సామాజిక కార్యకర్తగా రాజకీయాలకు పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా ఒక్కసారి జడ్పిటిసిగా అవకాశం ఇస్తే మండలంలో ఉన్న వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు ప్రజల తరపున పోరాడే వ్యక్తిగా ప్రశ్నించే గొంతుగా అన్నివేళలా అండగా ఉంటానని మండల ప్రజలను కోరుకుంటున్నట్లు సత్యనారాయణ తెలిపారు.

# మర్డర్ కేసును చేదించిన పోలీసులు

**○సీఐలను అభినందించిన డి.ఎస్.పి రెహమాన్ ○వివరాలను వెల్లడించిన డి.ఎస్.పి.**



**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 24 జనంసాక్షి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో జరిగిన దారుణ హత్యకు సంబంధించి అత్యంత వేగంగా చేదించారు. దానికి సంబంధించిన వివరాలను డీఎస్పీ బుధవారం సాయంత్రం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో వెల్లడించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ హత్యకు సంబంధించి అక్రమ సంబంధమే కారణమని తెలిపారు. వివరాల్లోకి వెళితే మృతుడు రామ్మోహన్రావుకు దాదాపు 15 ఏళ్లుగా రామవరానికి చెందిన వివాహిత మహిళతో అక్రమ సంబంధం ఉండేది. మహిళ భర్త రామ్మోహన్రావుకు స్నేహితుడు. హత్య చేసిన నిందితుడు సాహిర్ తో కూడా ఈ మధ్య కాలంలో సదరు మహిళ అక్రమ సంబంధాన్ని నడిపింది. రామ్మోహన్ రావు ను చంపిన సాహిర్ సైతం రామవరం ప్రాంతానికి చెందినవాడు ఇతనితో సైతం దాదాపు ఐదేళ్లుగా అక్రమ సంబంధాన్ని కొనసాగిస్తుంది ఈ విషయం తెలిసిన రామ్మోహన్ రావు మహిళ భర్తకు ఈ విషయాన్ని తెలియజేశాడు.. దీంతో భర్త ఆ మహిళను అదగడంతో వారిద్దరి మధ్య గొడవ పెరిగింది. దీంతో ఈ గొడవకు కారణమైన రామ్మోహన్ రావును అంతమొందించాలని ఉద్దేశంతో మహిళ ప్రియుడు సాహిర్ రామవరం ప్రాంతానికి చెందిన తన స్నేహితుడు వంశీతో కలిసి పథకం ప్రకారం గణేష్ టెంపుల్ ప్రాంతంలో నివాసముంటున్న రామ్మోహన్రావు ఇంటికి వచ్చి అతని భార్య ముందే బయటకు లాక్కు వచ్చి వెంట తెచ్చుకున్న రాడ్డుతో తలపై దారుణంగా కొట్టి హత్య చేశాడు. అనంతరం ఎవరికీ తెలియకుండా ఇద్దరు కలిసి అక్కడి నుంచి పారిపోయారు. కేసును సీరియస్ గా తీసుకున్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ త్వరితగతిన కేసును పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చినట్లుగా డిఎస్పి తెలిపారు. ఈ నేపథ్యంలోనే నాలుగు బృందాలుగా విడిపోయిన సిఐలు పలు కోణాల్లో విచారించి బుధవారం మధ్యాహ్నం నేరస్తులను అదుపులోకి తీసుకున్నట్లుగా తెలిపారు. హత్య చేసిన నిందితులపై సదరు మహిళపై కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు. వారిపై రౌడీషీట్లను సైతం తెరుస్తున్నట్లుగా తెలిపారు. కేసును త్వరితగతిన చేదించేందుకు కృషిచేసిన వన్టౌన్ సిఐ కరుణాకర్ టూ టౌన్ సిఐ ప్రతాప్ 3 టౌన్ సిఐ శివప్రసాద్ మరియు చుంచుపల్లి సీఐ రాయల వెంకటేశ్వర్లును అభినందించారు. యువత గంజాయి మత్తులకు అక్రమ సంబంధాలకు మద్యపానానికి అలవాటు పడి జీవితాలను పాడుచేసుకోవద్దని ఈ సందర్భంగా కోరారు.



## పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించండి

### ఎమ్మెల్యే పాయం కు వినతి

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 24 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక మేజర్ గ్రామ పంచాయతీలో 40 వేల మంది జనాభా ఉండి కూడా పబ్లిక్ టాయిలెట్స్ లేకపోవడం వలన ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ సారపాక పట్టణ కార్యదర్శి పేరాల శ్రీనివాసరావు మాట్లాడుతూ సారపాకలో ఆసియా ఖండంలోనే అతిపెద్ద పేపర్ మిల్లు కర్మాగారం (ఐటిసి) ఉండి కూడా ఇది దత్తత గ్రామం అని చెప్పుకుంటూ పక్క గ్రామాలను అభివృద్ధి చేస్తూ సిఎస్ఆర్ నిధుల పక్క గ్రామాలకు పెడుతూ సారపాకపై ఐ టి సి పి ఎస్ పి డి సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారన్నారు. ఇక్కడ ఏదైనా సమస్య వస్తే ప్రభుత్వం వారు మీకు ఐ టి సి పి ఎస్ పి డి ఉంది సిఎస్ఆర్ నిధుల ద్వారా మీ సమస్య పరిష్కరించుకోవాలని ఉంటారన్నారు. ఇరువురు పట్టించుకోకపోవడంతో సమస్య సమస్యగానే మిగిలిపోతుందని, ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే వెంటనే ప్రత్యేక శ్రద్ధతోతీసుకొని సారపాకకు పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరగా.. వెంటనే స్పందించిన ఆయన మండల అభివృద్ధి అధికారి ని పిలిచి పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## వరి పొలాలను పరిశీలించిన మధిర వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర

**చింతకాని , సెప్టెంబర్ 24 (జనంసాక్షి)** చింతకాని మండల కేంద్రం లో బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఆశించిన వరి పొలాలను మధిర వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా విజయ చంద్ర మాట్లాడుతూ ప్రస్తుతం వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు ఆశిస్తున్నట్లు గమనించడం జరిగిందనీ, ఈ తెగులు ఆశించినపుడు ఆకుల పైన పసుపు రంగు మచ్చలు ఏర్పడి, అంచుల వెంబడి అలల మాదిరిగా ఎండిపోవడం జరుగుతుందనీ, ఈ తెగులు లక్షణాలు గమనించిన వెంటనే పైపాటుగా నత్రజని ఎరువును వేయడం తాత్కాలికంగా నిలిపివేయాలనీ ఈ తెగులు పూర్తిగా నివారించడానికి ఎలాంటి మందులు లేవు అని రైతులు గమనించాలనీ, ఈ తెగులు లక్షణాలు తొలిదశలో గమనించినట్లైతే కొంతవరకు వ్యాప్తిని నివారించడానికి ప్లాంటమైసిన్ లేదా పోషమైసిన్ 0.2 గ్రా లేదా అగ్రిమైసిన్ 0.4 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలనీ సూచించారు. అంతేకాకుండా వరి పంట పూతదశలో ఉన్నప్పుడు కాపర్ శిలీంద్రనాశినులను పిచికారి చేయరాదనీ, ముఖ్యంగా ఈ తెగులు సమగ్ర యాజమాన్య చర్యలలో భాగంగా ఆఖరి దఫాగా పొటాష్ ఎరువును ఎకరానికి 15-20 కిలోలు వేయాలనీ, పొలంలో పాత నీరు తీసి కొత్తనీరు పెట్టడం చేపట్టాలనీ ,ఈవిధంగా చేయడం ద్వారా ఈ తెగులును అరికట్టవచ్చు అని తెలిపారు. ఈ



కార్యక్రమంలో చింతకాని మండల వ్యవసాయ అధికారి సోములపల్లి మానస రైతులు పాల్గొన్నారు.



## మాజీమంత్రి కేటీఆర్ ను కలిసిన కట్టా అజయ్ కుమార్

**కల్లూరు సెప్టెంబర్ 24(జనంసాక్షి)** ఖమ్మం జిల్లా కల్లూరు మండలం మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్ బుధవారం హైదరాబాదులో టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కేటీఆర్ ను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్తో పాటు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నిర్వహించాల్సిన ప్రణాళికపై చర్చించడం జరిగిందన్నారు. అదేవిధంగా మండలంలోని పార్టీ పరిస్థితి స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో గెలుపు పై కేటీఆర్ కు వివరించారు. స్థానిక సంస్థల్లో పార్టీని విజయ వైపు నడిపించేందుకు నాయకుల్ని కార్యకర్తలని కలుపుకొని సమిష్టిగా కృషి చేసేందుకు ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలని కేటీఆర్ పలు సూచనలు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ టిఆర్ఎస్ మండల నాయకులు పుసులూరి శ్రీనివాసరావు ఉన్నారు.

# గాంధీ సిద్ధాంతాలను యువతలో విస్తరించాలి

### సేవాభావాన్ని పెంపొందించేందుకు భారత ప్రభుత్వం జాతీయ సేవా పథకం

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 24 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలో బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) డే వేడుకలు కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ సిహెచ్. నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ఎన్ఎస్ఎస్ ప్రాధాన్యం తెలుసుకోవాలని సూచించారు. 1969లో మహాత్మా గాంధీ జన్మ శతాబ్ది సందర్భంగా, గాంధీ సిద్ధాంతాలను యువతలో విస్తరించేందుకు, సేవాభావాన్ని పెంపొందించేందుకు భారత ప్రభుత్వం జాతీయ సేవా పథకాన్ని ప్రారంభించిందని గుర్తుచేశారు. "విద్యార్థి దశలోనే సమాజ సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి ముందడుగు వేయడం చాలా ముఖ్యం" అని అన్నారు. విద్యార్థులు స్వచ్ఛత, క్రమశిక్షణ, పౌర బాధ్యతలు అలవర్చుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. సీనియర్ లెక్చరర్స్ ఎన్ఎస్, కొండా ముకుందం మాట్లాడుతూ విద్యార్థులు తమ గ్రామాల్లో పెద్దలకు పేరు రాయడం నేర్పించడం ద్వారా అక్షరాస్యత పెంపొందించడంలో ముందుండాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు గ్రామ ప్రజలతో మమేకమై వారి అభివృద్ధికి తోడ్పడితే నిజమైన ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ అవుతారన్నారు. విద్యార్థులు పరిసర పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, తమ ఇల్లు, పాఠశాల, కళాశాల, గ్రామాలను శుభ్రంగా ఉంచాలని, శుభ్రతలోనే ఆరోగ్యం, అభివృద్ధి ఉంటుందన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ "ఎన్ ఎస్ ఎస్ అంటే వ్యక్తిగత ప్రయోజనాల కంటే సమాజ ప్రయోజనాలే ముఖ్యమైనవని వివరించారు. ఎన్ఎస్ఎస్ భారత ప్రభుత్వ యువజన శక్తి, క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ముఖ్యమైన యువజన సేవా కార్యక్రమమని, విద్యార్థుల్లో సామాజిక సేవా భావన, జాతీయ సమైక్యత పెంపొందించడమే దీని లక్ష్యమని అన్నారు. విద్యార్థులు నాయకత్వ లక్షణాలు, సహకార భావం, సామాజిక బాధ్యత నేర్చుకుని మంచి సమాజ నిర్మాణానికి తోడ్పడాలని .సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో యువజన కాంగ్రెస్ నాయకుడు సాజిద్ మృతి

## అన్నీ తానై కార్యక్రమాలు నడిపించిన ఎమ్మెల్యే జారే





**చంద్రుగొండ, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** రోడ్డు ప్రమాదంలో యువజన కాంగ్రెస్ నాయకుడు సాజిద్ హుస్సేన్ మృతి చెందాడు. మంగళవారం రాత్రి రుద్రంపూర్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మహమ్మద్ ఇస్మాయిల్ సాదిక్ ఉనీషా బేగం దంపతుల రెండో కుమారుడు మహమ్మద్ సాజీద్ హుస్సేన్ (28 ) మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తన ఏడు నెలల కుమారుడు ఆరోగ్యం బాగాలేదని ఆసుపత్రిలో ఉండగా కొడుకుని చూసేందుకు వెళుతుండగా మార్గమధ్యంలో రుద్రంపూర్ వద్ద తాను నడుపు తున్న ద్విచక్ర వాహనం ప్రమాదానికి గురై మృత్యు వాత పడ్డాడు. ఈ విషయం తెలిసిన వెంటనే అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆది నారాయణ హుటాహుటిన వైద్యశాలకు చేరుకొని మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి మనో ధైర్యాన్ని కలిపించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం వైద్యులతో మాట్లాడి శవ పరీక్షలు త్వరగా నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పజెప్పాలని ఆదేశించారు. ఎమ్మెల్యే జారే తోపాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు మాలోతు భోజ్యనాయక్, ఫజల్ బక్ష్, సారేపల్లి శేఖర్, చిన్నంశెట్టి మహేష్, కిరణ్ రెడ్డి, సంక శంకర్,బుంగ శీను, వీరన్న, రామారావు, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం చేసిన రాకేష్ దత్త

**ఖమ్మం, (జనంసాక్షి):** ఖమ్మం 2వ డివిజన్ పాండురంగ పురం లోని వన తోట వెంకటేశ్వర్లు ఆరోగ్యం బాగాలేక చనిపోవడం జరిగింది. దిన కార్యక్రమం చేయడానికి ఆర్థిక పరిస్థితి సహకరించకపోవడంతో వెంటనే ఈ విషయాన్ని స్థానిక నాయకుడు ఇరుకు సైదులు హెచ్ సి యు విద్యార్థి నాయకుడు రాకేష్ దత్త దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే రాకేష్ దత్త మంచి మనసుతో తోట వెంకటేశ్వర్లు కుటుంబానికి 50 కేజీల 2 రైస్ బ్యాగ్స్ ఇవ్వడం జరిగింది. భవిష్యత్ లో కూడా వారికి అండగా ఉంటనిని వారి కుటుంబానికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖమ్మం బీసీ టౌన్ ప్రెసిడెంట్ గోనె, ఇరుకు సైదులు, మెడబోయిన రమేష్, పారేపల్లి నాగేశ్వర రావు,రామ కృష్ణ , సాయి కుమార్ ,ఆర్. శివ , ట్రైల్స్ శ్రీను యువత పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇండ్లు

- దేవి నవరాత్రుల పలు మండపాలను సందర్శించిన మల్లి బాబు యాదవ్
- ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు వేసి భూమి పూజ చేసిన మల్లి బాబు యాదవ్



**కామేపల్లి,సెప్టెంబర్ 24(జనంసాక్షి):** శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి దసరా పండుగ ఉత్సవాల సందర్భంగా మాజీ జెడ్పిటిసి,డిసిసిబి డైరెక్టర్,మేకల మల్లిబాబు యాదవ్ పలు శ్రీ దుర్గాదేవి మండపాలను సందర్శించి దేవి పూజా కార్యక్రమంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు చేశారు. భక్తులు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా దసరా పండుగను జరుపుకొని అమ్మవారిని భక్తుల కోరికలను తీర్చాలని ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో పాడి పంటలతో చల్లగా ఉండాలని అమ్మవారిని దర్శించుకుని సక్కుల సౌభాగ్యాలు కలిగించాలని వారు కోరరు.అదే గ్రామపంచాయతీలో అనంతరం ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు వేసి భూమి పూజ చేసిన మల్లి బాబు యాదవ్ పండితా పురం గ్రామంలో పేదలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భం గా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఏ పని చేయాలన్నా శక్తి అవసరమని,ఆ శక్తికి ప్రతిరూపమే అమ్మవారని, ఈ నవరాత్రి ఉత్సవ కార్యక్రమాలలో మొదటి మూడు రోజులు అమ్మవారిని దుర్గాదేవిగా, తర్వాత మూడు రోజులు, సరస్వతి దేవిగా,తర్వాత మూడు రోజులు లక్ష్మీదేవిగా అలంకరించబడి పూజలు అందుకోవడం జరుగుతుందని,ఈ మూడవ రోజున అన్నపూర్ణాదేవిని మనస్ఫూర్తిగా పూజించి, దర్శించుకుంటే అన్న పానాధులకు ఎలాంటి లోటు ఉండదని,గ్రామాలు పచ్చని పైరులతో సస్యశ్యామలంగా పచ్చగా కళకళలాడతాయని పండితులు చెప్తారని తెలిపారు. సాధ్యమైనంత త్వరలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని,ఎంత త్వరగా పూర్తయితే అంత తొందరగా బిల్లులు మంజురవు తాయని,రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్ణయం తీసుకుందని. విషయంలో శ్రద్ధ తీసుకుంటుందని, ఇండ్ల లబ్ధిదారు లకు సూచించారు.

ఈ కార్యక్రమంలో మేకపోతుల మహేష్, జన్నారపు లింగయ్య, భూక్య నాగేంద్రబాబు, వేముల రాంబాబు, గునగంటి నాగరాజు,అశోక్, బత్తుల రాములు.గుడివాడ శ్రీను,రేళ్ళ నాగమణి కళావతి,బండి లక్ష్మీనర్స్ తురక రవి బండి నాగరాజు, బండి పాపయ్య.గుండ్ల వెంకన్న, పూజారి గణపతి బొట్ల మధు,గ్రామ పంచాయతీ సెక్రెటరీ శంకర్ తదితరులు ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.



# అధైర్య పడవద్దు పడవద్దు అండగా మేమున్నాం

- బాధిత కుటుంబాలకు పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల భరోసా
- పార్టీ నాయకులతో కలిసి ఎదులాపురం మున్సిపాలిటీ రూరల్ మండలంలో విస్తృత పర్యటన

**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 24 (జనం సాక్షి) :** ఆపద వచ్చిందని ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయామని అధర్య బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి భరోసానిచ్చారు బుధవారం టిఆర్ఎస్ పార్టీ ఖమ్మం రూరల్ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్ మాజీ జడ్పిటిసి ఎండపల్లి ప్రసాద్ పార్టీ నాయకులతో కలిసి ఆయన విస్తృత పర్యటన చేశారు వివిధ కారణాలతో ఇటీవల మృతి చెందిన జలగం నగర్ పొన్నెకల్ కొండాపురం ఎం వెంకటాయా పాలెం ఏదులాపురం గూడూరు పాడు మంగళ గూడెం పోలేపల్లి గ్రామాలకు చెందిన పలు బీఆర్ఎస్ పార్టీ కుటుంబాలు సానుభూతిపరుల బాధిత కుటుంబాలను పరామర్శించారు మృతి చెందిన వ్యక్తుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న లేకపోయినా పాలేరు ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని అన్ని విధాల ఆదుకుంటానని భరోసా కల్పించారు బీ ఆర్ఎస్ పార్టీ మీ కష్టసుఖాలలో తోడుగా ఉంటుందని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పేరం వెంకటేశ్వర్లు మాజీ వైస్ ఎంపీపీ దర్గయ్య సొసైటీ చైర్మన్ జరుపుల లక్ష్మణ్ నాయక్ బానోతు కృష్ణ భానోత్ మోహన్ గడ్డ వీరన్న అక్కినపల్లి వెంకన్న మేకల ఉదయ్ రెడ్యానాయక్ మురళి మేకల నాగేశ్వరరావు మై బిల్లి సాహెబ్ వెంపటి ఉపేందర్ మట్టా వెంకటేశ్వరరావు బాలు నాయక్ ముత్యం కృష్ణారావు, గద్దె సతీష్, కొలిచలం మాధవరావు పాటు ఆయా గ్రామాల తాజీ మాజీ సర్పంచులు ఎంపీటీసీలు టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్ఎస్ఎస్ డే




**బోనకల్ ,సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ శ్రీమతి నళిని శ్రీ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా కళాశాల ప్రిన్సిపల్ మరియు ఎన్ ఎస్ ఎస్ చైర్మన్ నళిని శ్రీ మాట్లాడుతూ జాతీయ సేవా పథకం మహాత్మా గాంధీ జన్మదినం ( 1869) 100 సంవత్సరాల తర్వాత అనగా 1969 సెప్టెంబర్ 24వ తేదీన అప్పటి కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ వి కే ఆర్ వి రావు , 37 విశ్వవిద్యాలయాల్లో 40000 వేల విద్యార్థులతో ప్రారంభించడం జరిగింది.ఎన్ఎస్ఎస్ యొక్క సైద్ధాంతిక ధోరణి గాంధీ ఆదర్శాల నుండి ప్రేరణ పొందింది . జాతీయ సమైక్యతను మరియు సామాజిక సామ రస్యాన్ని అభ్యసించడం, శ్రమ విలువ తెలుస్తుంది. నాయకత్వ లక్షణాలను మరియు ప్రజాస్వామ్య వైఖరిని పొందడానికి ఎన్ఎస్ఎస్ దోహద పడుతుంది అని వివరించారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి తిరుపతిరావు మాట్లా డుతూ వ్యక్తిత్వ వికాసం లో ఎన్ఎస్ఎస్ పాత్ర జాతీయ సేవా పథకం యొక్క ప్రధాన లక్ష్యం సామాజిక సేవ ద్వారా వ్యక్తిగత వికాసం విద్యార్థులలో సామాజిక , సంక్షేమ ఆలోచనలను పెంపొందించడం మరియు ఎటువంటి పక్షపాతం లేకుండా సమాజాన సేవ అందించడం ఈ కార్య క్రమం ఉద్దేశం. ఎన్ఎస్ఎస్ యొక్క నినాదం నా కోసం కాదు నీకోసం సామాజిక జీవనం మరియు బాధ్యతలను పంచుకోవడానికి అవసరమైన సామర్థ్యాన్ని పెంపొందించడానికి అత్యవసర పరిస్థితులు మరియు పకృతి వైపరీత్యాలను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు ఉపయోగపడుతుంది. తమ జీవితంలో వచ్చే సమస్యలను ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలు కలిగి ఉంటారు. గ్రామంలోని పరిసరాల పరిశుభ్రత, మూఢనమ్మకాల పైన అవగాహ సదస్సుల లో పాల్గొనడం ద్వారా సమాజ అభివృద్ధికి ఎన్ఎస్ఎస్ విద్యార్థులు దోదపడతారని తెలియజేశారు. అధ్యాపకులు జోనాతాన్ బాబు, రాజేంద్ర కుమార్, లక్ష్మీకాంతం, పద్మావతి, రామకృష్ణ, రమేష్, రాజేందర్, ప్రియ కుమార్ రెడ్డి, ఏ యూఎం కృష్ణ శాంతి ప్రియ, యు డి సీ మదర్, జస్వంత్, అరుణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్,గ్యాస్, వైన్స్ లను జిఎస్టి పరిధిలోకి తేవాలి

## సిపిఐ (ఎం )పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రైతు బజార్ వద్ద నిరసన పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ




**భువనగిరి, సెప్టెంబర్ 24 (జనంసాక్షి)**
కేంద్ర ప్రభుత్వం 350 పై చీలుకు వస్తువులపై జిఎస్టిని తగ్గిస్తారని గొప్పలు చెప్తున్నా పెట్రోల్ డీజిల్ గ్యాస్ వైన్సులు జీఎస్టీ పరిధిలోకి తేవాలి పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గిస్తేనే నిత్యవసర వస్తువుల ధరలు తగ్గుతాయని సిపిఐ ఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ మాట్లాడుతూ అన్నారు. సెప్టెంబర్ 22 నుండి 350 పై వస్తువులపై జిఎస్టిని తగ్గిస్తున్నామని సంబరాలు చేసుకుంటున్న బిజెపి నాయకులు హిందువులు ప్రతి పెళ్లిలలో ధనిక పేదలలో కనీసం తులము తో మంగళసూత్రాన్ని పెళ్లిళ్లు చేసుకుంటారు కానీ తులం బంగారం ఒక లక్ష 18 వేల పైన మార్కెట్లో పలుకుతున్నది. జిఎస్టిని 2017లో తెచ్చింది బిజెపి కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఎనిమిది సంవత్సరాల నుండి చిన్న పసి పిల్లల పాల నుంచి మొదలుకుంటే పెద్ద కార్ల వరకు జీఎస్టీ ని విధించి ప్రజలను పీల్చి పిప్పి చేసి రక్తం తాగింది. జీఎస్టీ వచ్చిన తర్వాత చిన్న కంపెనీలు సంస్థలను దేశంలో వేలాది కంపెనీలు మూతపడినవి కంపెనీల్లో పని చేసేవారు పెద్దపెద్ద చదువుకున్న వారు నిరుద్యోగులుగా మారి రోడ్లపైకి వచ్చి లేబర్ అడ్డాలపై రోజు కూలిగా మారినారు. ఈ మూడు నాలుగు సంవత్సరాల లో నిత్యవసర బాగా పెరిగి ప్రజలలో కొనుగోలు శక్తి పడిపోయిందని నిపుణులు సూచనలు చేయడం జరిగింది. అదేవిధంగా బీహార్లో ఎన్నికల దృష్టిలో పెట్టుకొని తర్వాత మిగతా అసెంబ్లీ ఎన్నికలలో గెలుపొందాలని ప్రజలతో మెప్పు పొందాలని జీఎస్టీ ని తగ్గిస్తున్నానని గొప్పలు చెబుతున్నారు. జిఎస్టి తెచ్చింది ఎవరు దిన్చేదెవరు ప్రజలు నరేంద్ర మోడీ చేసే పనులు దేశ ప్రజలు అర్థం చేసుకుంటున్నారు వచ్చే ఎన్నికలలో బిజెపి ప్రభుత్వాన్ని ప్రజలు స్వీకరించరు ఆయన అన్నారు పేరుకే జిఎస్టి అని చెప్పి తగ్గిందని చెప్పి వ్యాపారులు మాత్రం ఉన్న స్టాకు అమ్మిన తర్వాతనే కొత్త స్టాక్ వచ్చిన తర్వాతనే జీఎస్టీ వర్తిస్తుందని వ్యాపారస్తులు అంటున్నారు ధరలు పెరుగుతే మాత్రం అర్ధరాత్రి నుంచే ఉన్న స్టాక్ పై పెంచడానికి అమలు చేస్తారు పెద్ద నోట్ల రద్దు నిర్ణయంతో సామాన్యుల జీవనం చిన్న భిన్నమైనది ప్రజలకు కష్టమొచ్చినప్పుడు వస్తువులు కొనుగోలు చేసే పరిస్థితులు లేవు పెద్దపెద్ద కార్లకు జీఎస్టీ తగ్గించడం వలన లాభాలని పెత్తందారులకే లాభం చేకూరుస్తుంది కార్పొరేట్ కంపెనీలు దివాలా తీస్తున్న సందర్భాల్లో జీఎస్టీ ని తగ్గిస్తున్నానని వారి మెప్పు కోసమే తగ్గిస్తుంది సామాన్యులకు మాత్రం ప్రయోజనం లేకుండా పోతుంది చదువుకున్న వారికి సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నరేంద్ర మోడీ మాట ఇచ్చి ఉన్న ఉద్యోగాలను తగ్గిస్తూ ప్రభుత్వ సంస్థలను కార్పోరేట్ శక్తులకు అప్పజెప్తూ ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులకు గా మారుతున్నారు ఉద్యోగాలకు పని భారం పెంచి 12 గంటలు పనిచేసిన వర్క్ పూర్తి కాకుండా ఉంటుంది అవసరమైతే 15 గంటలు కూడా సాఫ్ట్ వేర్ ఉద్యోగులు పనిచేస్తున్నారు ధరలను అదుపు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యవర్గ సభ్యులు బందెల ఎల్లయ్య, పట్టణ కమిటీ నాయకులు వల్దాస్ అంజయ్య, దండు గిరి,కొత్త లక్ష్మయ్య, బురుగు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ కృష్ణ ఆధ్వర్యంలో విజయవంతమైన ఆపరేషన్



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** బొల్లనపల్లి గ్రామం పెద్ద తండాకు చెందిన 50 సంవత్సరాల ఇస్లావత్ శాంతి గత కొద్ది రోజులుగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతున్నారు. నిరంతరం నొప్పి పెరగడంతో కుటుంబ సభ్యులు ఆమెను పట్టణం లోని సంజీవని హాస్పిటల్‌కు తీసుకు వెళ్లారు. వైద్య పరీక్షలు నిర్వహించిన తర్వాత శాంతి కడుపులో గర్భాశయంలో అతి ప్రమాదకరణమైన గడ్డలు ఫిబ్రాయిడ్ ఉటేరుస్ ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో వెంటనే శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించారు. ప్రసిద్ధ వైద్య నిపుణుడు డాక్టర్ కృష్ణ ఆధ్వర్యంలో విజయవంతంగా ఆపరేషన్ చేసి గర్భాశయంలో ఫిబ్రాయిడ్ ఉటేరుస్ గడ్డను తొలగించారు. ఈ శస్త్రచికిత్సలో అనేస్తేషియా వైద్యులు డాక్టర్ జవహర్ అలాగే వైద్య సిబ్బంది నాగ, నందు, శివ, మంజుల, శాంతి తదితరులు సమర్థవంతంగా సహకరించారు. వైద్య బృందం సాహసం, నైపుణ్యం, చాకచక్యం కారణంగానే ఆపరేషన్ విజయవంతమై శాంతి ప్రాణాలు కాపాడారు. ఈ సందర్భంగా రోగి కుటుంబ సభ్యులు డాక్టర్ కృష్ణ ఇతర మొత్తం వైద్య బృందానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రోగిని తక్షణమే గుర్తించి అత్యంత నైపుణ్యంతో శస్త్రచికిత్స పూర్తి చేసి రోగిని ఆరోగ్యంగా మార్చినందుకు వైద్యుల సేవలు ఎంతో ప్రశంసనీయమని కుటుంబ సభ్యులు అభినందించారు.



# తల్లి పాలు బిడ్డకు శ్రేయస్కరం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
తల్లి పాలు శిశువులకు శ్రేష్ఠకరమైనవని జిల్లా సంక్షేమ అధికారి దయానందరాణి అన్నారు.బుధవారం పోషణ మాసం-2025లో భాగంగా సూర్యాపేట పట్టణం 60 ఫీట్ రోడ్ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లి పాల అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూపుట్టిన వెంటనే తల్లి పాలను శిశువుకు ఇవ్వడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని,తల్లి పాలలో ఉన్న పోషకాలు శిశువు శారీరక, మానసిక వికాసానికి తోడ్పడతాయని అన్నారు. చిరుధాన్యాల ద్వారా తయారు చేసిన పౌష్టికాహారం అందించాలన్నారు.గర్భిణీలకు శ్రీమంతం, పిల్లలకు అన్నప్రాసన, అక్షర బ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓలు కిరణ్మయి, సుబ్బలక్ష్మి, మహిళా సాధికారత కో ఆర్డినేటర్ చైతన్య, సూపర్వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

## ఏసీపీ మధుసూదన్ రెడ్డి







- విద్యార్థులు ర్యాగింగ్ అనే విష సంస్కృతికి దూరంగా ఉండాలి
- తోటి విద్యార్థులతో స్నేహంగా మెలగాలి
- విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుబ్బారావు

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** భూదాన్ పోచంపల్లి మండలం దేశ్‌ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో బుధవారం రోజున యాంటీ ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా చౌటుప్పల్ ఏసీపీ పి. మధుసూదన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ర్యాగింగ్, ఈవ్-టీజింగ్, డ్రగ్స్ వంటి చెడు అలవాట్లు భవిష్యత్తును నాశనం చేస్తాయని హెచ్చరించారు. సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ అనే విష సంస్కృతికి దూరంగా ఉండాలని, తోటి విద్యార్థులతో స్నేహంగా మెలగాలని కోరారు. ర్యాగింగ్‌లో పాల్గొంటే విద్యార్థి జీవితాంతం శిక్షలతో బాధపడాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఎస్సై కె.భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ర్యాగింగ్ లేదా వేధింపులు ఎదురైతే వెంటనే ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. విద్యార్థుల ఫిర్యాదుల కోసం 1930 లేదా 100 హెల్ప్ లైన్ నంబర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, విజ్ఞాన్స్ యూనివర్సిటీ యాంటీ ర్యాగింగ్ కమిటీ చైర్మన్ డా. వెంకటేశం మారగొని, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే భగత్ పరామర్శ



**హాలియా, సెప్టెంబర్ 24 జనంసాక్షి :** అనుముల మండలం చింత గూడెం గ్రామానికి చెందిన కురాకుల సైదులు ఇటీవల మరణించగా బుధవారం నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నూమల భగత్ కుమార్ వారి నివాసానికి వెళ్లి సైదులు చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కూరాకుల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ రాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు కదిర కొండల్, పిల్లి మారుతీ, కూరాకుల మణి, సాగర్, కొండల్, అంజయ్య, ఎల్లయ్య, శ్రీను, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే భగత్ పరామర్శ

హాలియా, సెప్టెంబర్ 24 జనంసాక్షి :
అనుముల మండలం చింత గూడెం గ్రామానికి చెందిన కురాకుల సైదులు ఇటీవల మరణించగా బుధవారం నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నూమల భగత్ కుమార్ వారి నివాసానికి వెళ్లి సైదులు చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కూరాకుల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ రాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు కదిర కొండల్, పిల్లి మారుతీ, కూరాకుల మణి, సాగర్, కొండల్, అంజయ్య, ఎల్లయ్య, శ్రీను, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# యువత స్వయం శక్తితో ఎదగాలి : ఎమ్మెల్యే బాలు నాయక్



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 24, (జనంసాక్షి):**
యువత స్వయం శక్తితో ఎదగాలని ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఏదో ఒక వ్యాపారాన్ని ప్రారంభించి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని నూతనంగా ఏర్పాటు చేసిన హొటల్ 7 ఫామిలీ రెస్టారెంట్ ను నూతన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ ప్రజలకు రుచికరమైన పౌష్టికరమైన నాణ్యమైన ఆహారం అందించాలని ప్రభుత్వం నిర్ణయించిన ఫుడ్ సెక్యూరిటీ పాలసీని పాటిస్తూ సరళమైన ధరలకే రుచికరమైన భోజనం అందించాలని రెస్టారెంట్ నిర్వాహకులకు సూచించారు. ఎమ్మెల్యే తో పాటు ఇతర ముఖ్య అతిథులకు రెస్టారెంట్ నిర్వాహకుడు విప్పలపల్లి జితేందర్ యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి అతిథులను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, దూదిపాల మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ అబ్బనబోయిన శ్రీనివాస్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్రమౌళీశ్వర దేవాలయ ప్రాంగణంలో బుధవారం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ సీనియర్ నాయకులు వడ్త్య రమేష్ నాయక్. అనంతరం వడ్త్య రమేష్ నాయక్ ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వారివెంట ఉత్సవ కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

జనంసాక్షి,కొండమల్లేపల్లి.



## బొల్లెద్దు సతీష్ కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటా

**శాసనమండలి సభ్యుడు, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్**

**వేములపల్లి సెప్టెంబర్ 24 (జనంసాక్షి):**
మండలంలోని శెట్టింపాలెం గ్రామానికి చెందిన క బొల్లెద్దు సతీష్ ప్రమాదవశాత్తు గ్రామ సమీపంలోని నాగార్జున సాగర్ ఎడమ కాలువలో పడి మృతి చెందడం జరిగింది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యుడు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ బుధవారం శెట్టిపాలెం గ్రామానికి చేరుకొని బొల్లెద్దు సతీష్ పార్ధివ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు చిరుమర్రి కృష్ణయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి కాంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పల్లా వెంకటయ్య , మండల నాయకులు గౌరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పరిశుద్ధ కార్మికులకు నూతన వస్త్రాలను అందజేసిన మాజీ ఉపసర్పంచ్ సతీష్ చారి

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 24(జనం సాక్షి):**
మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలో దసరా పండుగ కానుకగా మాజీ ఉపసర్పంచ్ పడాల సతీష్ చారి పరిశుద్ధ కార్మికులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అందేకర్ రామ్లాల్, ఎండి షాబర్ ఖాన్, లింగాల సురేష్, అందెల రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దోసపాటి శ్రీరామ్, యూత్ కార్యదర్శి గడ్డం బిట్టు, బంధారపు అఖిల్, బండిగారి సిద్దు, బందరపు సన్నీ, బందారపు రాకేష్, బొడిగె ఆర్యన్, కార్మికులు పాల్గొన్నారు.

## తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం



పెన్ పహాడ్, సెప్టెంబర్ 24 (జనం సాక్షి) : మండల పరిధిలోని గాజుల మొల్కాపురం గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బుధవారం రెండు అంగన్ వాడి సెంటర్లలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ హనీపా మాట్లాడుతూ, గర్భిణీలకు తల్లులకు, పిల్లలకు ఇవ్వాల్సిన పోషకాహారము పై అవగాహన కల్పించారు. చిన్నారుల బరువు ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు,యల్క లక్ష్మి, గొబ్బి మంగ, ఆయమ్మ లు తల్లులు గర్భిణీ స్త్రీలు మహిళలు కిశోర బాల బాలికలు తదితరులు లు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



**హాలియా, సెప్టెంబర్ 24 జనంసాక్షి :**
మండలంలోని అన్ని గ్రామాల్లో దేవి నవరాత్రులు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.నవరాత్రుల్లో భాగంగా బుధవారం నాడు కనకదుర్గ అమ్మవారు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. స్థానిక రామాలయంలో ఆలయ అర్చకులు వెంకటా చార్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## చేనేత సహకార సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 24:**
భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో ఈనెల 27న జరగనున్న చేనేత సహకార సర్వసభ్య సమావేశానికి హాజరు కావాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని ఆహ్వానించారు. బుధవారం రోజున ఎమ్మెల్యే కార్యాలయంలో పిఐసి కమిటీ చైర్మన్ భారత వాసుదేవ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత రాష్ట్ర నాయకులు తడక వెంకటేశ్వర్లు, పిఐసి కమిటీ సభ్యులు సూరపల్లి శ్రీనివాస్, గంజి అంజయ్య, సీతా చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ అంటే నీళ్లు,నిధులు, కాంగ్రెస్ అంటే కమిషన్లు,కరెంటు కష్టాలు : ఒంటెద్దు నరసింహారెడ్డి

**చింతలపాలెం (జనంసాక్షి)**
చింతలపాలెం మండలం,దొండపాడు పరిధి మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ గ్రామాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశంచింతలపాలెం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మధిర సత్యనారాయణ రెడ్డి గారిలి అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఇట్టి సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఒంటెద్దు నరసింహారెడ్డి మాట్లాడుతూ రైతులకి యూరియా అందించకుండా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అరిగోస పెడుతుంది.ఒక్క యూరియా కట్ట కోసం తెల్లవారుజాము నుండి మహిళలు, వృద్ధులు క్యూ కట్టాల్సి వస్తుంది.మంత్రి గాని, ముఖ్యమంత్రి గాని యూరియా కేంద్రాలకు వచ్చి పరిస్థితి చూస్తే తెలుస్తది. రైతుల కష్టాలు ఏంటో ?? దేశానికి అన్నం పెట్టే రైతు పరిస్థితి నేడు ప్రశ్నర్ధకంగా మారింది. కేసీఆర్ పాలనలో ముందస్తుగా ఎరువులు అన్ని సమకూర్చి రైతుని రాజులా చూశారు.కానీ నేడు రైతు పొలాలను వదిలి అధికారులు చుట్టూ తిరగాల్సి వస్తోంది.?? ఆరు హామీల్లో ఒక్కటీ అమలు చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. ప్రజలు వీళ్ళ పాలనలో విసుగెత్తి దించాలని చూస్తున్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ వాళ్లు ఊర్లలో తిరిగే పరిస్థితి లేదు. మహిళలని కోటీశ్వరులుగా తీర్చి దిద్దుతామంటూ బొంకి ఓట్లు వేశాక ముఖం చాటేశారు. బిఆర్ఎస్ పార్టీ అప్పుడు, ఇప్పుడు, ఎల్లప్పుడూ ప్రజలకి కార్యకర్తలకి ఎల్లవేళలా అండగా ఉంటుంది. పార్టీ కార్యకర్తలు వచ్చే ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసీ గులాబీ జెండా సత్తాని చాటాలి. యువత పార్టీలో కీలకంగా పనిచేసి పార్టీని ముందుకు నడిపించాలి. ఇట్టి కార్యక్రమంలో... నియోజకవర్గ సీనియర్ నాయకులు డాక్టర్ కె ఎల్ ఎన్ రెడ్డి గారు, మాజీ ఎంపీపీ కొత్తమద్ది వెంకటరెడ్డి గారు, మాజీ వైస్ ఎంపీపీ పోల్నేడి శ్రీనివాసరావు గారు,యువ నాయకులు వీరమల్ల సుందరయ్య, మాజీ ఎంపీటీసీలు తోట సంధ్యా శేషు, నన్నేపంగు సత్యం, మాజీ సర్పంచ్ కందుకూరు కోటయ్య,



బిఆర్ఎస్ నాయకులు.. పోతంశెట్టి శ్రీనివాసరావు అన్నపురెడ్డి వెంకట రంగారెడ్డి, పార్టీ అధ్యక్షులు రేల వెంకటేశ్వర్లు, కలగోట్ల వెంకటరెడ్డి,ఎర్రపాటి సీతారామయ్య , యువ నాయకులు కొమ్ము సురేష్,వల్లపు జయరాజు,జోసెఫ్,మంద ఆదాం, పోటు వీరబాబు మరియు పార్టీ అభిమానులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.



# విద్యార్థులు సమాజ శ్రేయస్సు పట్ల బాధ్యతగా వ్యవహరించాలి

**❑విజ్ఞాన్స్ యూనివర్సిటీ అడ్వైజర్, రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ పూనం మాలకొండయ్య**







భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 24 (జనం సాక్షి): విద్యార్థులు తమ విద్యార్థి దశ నుంచే సేవాభావాన్ని పెంపొందించుకోవాలని, సామాజిక పరిస్థితులపై అవగాహన కలిగి ఉండాలని విజ్ఞాన్స్ యూనివర్సిటీ అడ్వైజర్, రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ పూనం మాలకొండయ్య అన్నారు. బుధవారం రోజున భూదాన్ పోచంపల్లి మండలం దేశ్‌ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్)ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు వ్యక్తులతో మంచి సంబంధాలను పెంపొందించుకోవాలని, సమాజ శ్రేయస్సు పట్ల బాధ్యతగా వ్యవహరించడం వంటి విషయాలపై దృష్టి సారించాలని సూచించారు. సమాజం పట్ల బాధ్యత, సేవాభావం, క్రమశిక్షణను అలవర్చుకోవడంలో ఎన్ఎస్ఎస్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. కళాశాలలోనే కాకుండా సమాజంలో కూడా మంచి పౌరులుగా నిలబడేలా ఎన్ఎస్ఎస్ మార్గనిర్దేశనం చేస్తుందని ఆమె అన్నారు. ఎన్ఎస్ఎస్‌లో పాల్గొనే వాలంటీర్లు భవిష్యత్తులో సమాజానికి ఆదర్శప్రాయులుగా మారాలని కోరారు. ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులు తమ పాఠ్యాంశాలతో పాటు సమాజ సేవలో కూడా పాల్గొనేలా ప్రోత్సహించే కార్యక్రమమే ఎన్ఎస్ఎస్ అని ఆమె వివరించారు. సమాజ సేవ ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేయడం దీని ముఖ్య లక్ష్యమని డాక్టర్ పూనం మాలకొండయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రత కోసమే సీసీ కెమెరాలు ఏర్పాటు

## సీఐ చరమంద రాజు



**హుజూర్ నగర్, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):**
ప్రజల భద్రత కోసమే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు అన్నారు. బుధవారం సిఐ చరమందరాజు మాట్లాడుతూ హుజూర్ నగర్ సర్కిల్ పరిధిలో దొంగతనాలు, చట్ట వ్యతిరేక చర్యలు జరుగకుండా, నేరాలను తగ్గించడమే కాకుండా సమాజంలో భద్రతా వాతావరణం నెలకొల్పడమే లక్ష్యం అన్నారు. హుజూర్ నగర్ సర్కిల్ పరిధిలో అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలలో త్వరలో మొత్తం 150 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఓపెన్ చేయనున్నారు. భద్రత అనేది వ్యక్తిగత అవసరమే కాకుండా, సామాజిక బాధ్యత కూడా, సీసీ కూడా కెమెరాల వినియోగాన్ని ప్రతి పౌరుడు తమ జీవితంలో ఒక ముఖ్యమైన భాగంగా స్వీకరించాలన్నారు. ప్రజలు కూడా తమ ఇళ్లు, వ్యాపార ప్రదేశాలు, వాణిజ్య సంస్థల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. "భద్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి కర్తవ్యమూ కూడా" అని అన్నారు.

# దొండపాడు గ్రామంలో వ్యవసాయ అవగాహన కార్యక్రమం



**చింతలపాలెం (జనంసాక్షి)**
దొండపాడు కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి ఆధ్వర్యంలో ఆంధ్రా లోయోలా కాలేజ్ విద్యార్థులు గ్రామంలో వివిధ వ్యవసాయ అవగాహన కార్యక్రమాలను నిర్వహించాము .ఈ కార్యక్రమం రైతులకి పంటల ఉత్పత్తి, భద్రత, మరియు ఆదాయ పెంపుకు సంబంధించిన పద్ధతులపై అవగాహన కల్పించడానికి రూపొం దించబడింది. కార్యక్రమం లో ముఖ్యంగా విత్తన సంరక్షణ (%ూవవం ఎతీఱaఎవఅ%), సమగ్ర వ్యవసాయ పద్ధతి (%×అవస్త్రతీaఎవం ఞaతీఎఱఅస్త్ర ూyర్‌వఎ - ×ఞూ%), హెర్మెటిక్ బ్యాగ్ ఉపయోగం, వేపాకుల సారం (%చీవవఎ ూవఎaఎ జుఞతీaష్‌%), మరియు వినాశక రహిత విషపూరిత బేట్స్ (%ూశీఱంశీఅ దీaఱం%) గురించి వివరణ ఇచ్చారు.విత్తన సంరక్షణ: గోచ్ (ఇమిడాక్లోప్రిడ్) విత్తనాలు ప్రారంభ దశలోనే కీటకాల నుంచి రక్షణ పొందే విధంగా సురక్షితంగా ఉంచడం, పంటల ఉత్పత్తి మెరుగుపరచడం గురించి డెమోన్స్ట్రేషన్ చేయబడింది.సమగ్ర వ్యవసాయ పద్ధతి: పంటలు, పాల పశు, కోళ్లు, చేపల పెంపకం, తోటల సాగు మరియు వర్మికంపోస్టింగ్ వంటి విభిన్న వ్యవసాయ రంగాలను సమన్వయపరచి వ్యవస్థపరంగా సాగించడం ద్వారా పంటల స్థిరమైన ఆదాయం మరియు వనరుల సమర్థవంతమైన వినియోగం వివరించబడింది. హెర్మెటిక్ బ్యాగ్: ధాన్యాలను , గాలి, నీరు ప్రభావం నుండి రక్షించడం, భద్రంగా నిల్వ చేయడం ద్వారా రైతుల ఆర్థిక నష్టాన్ని తగ్గించగల విధానం చూపించబడింది.వేపాకుల సారం: సహజ కీటకనాశినిగా వాడే వేపాకుల సారం తయారీ, దాని వాడకం ద్వారా పంటల రక్షణ మరియు పర్యావరణ హిత వ్యవసాయం గురించి రైతులకు అవగాహన ఇచ్చారు. %ూశీఱంశీఅ దీaఱం%: కీటకాలను నియంత్రించడానికి భద్రమైన, తక్కువ రసాయన కలిగిన %జూశీఱంశీఅ ఋaఱం% తయారీ, వాడకం మరియు పంటలకు హానికర కీటకాల నుండి రక్షణ విధానాలు వివరించబడ్డాయి.రైతులు చురుకుగా పాల్గొని, తమ ప్రశ్నలకు సమాధానాలు పొందారు. ప్రతి కార్యక్రమం పంటల ఉత్పత్తి పెంపు, ధాన్య భద్రత, వనరుల సమర్థ వినియోగం, మరియు ఆర్థిక లాభం పెంపులో సహాయకంగా ఉందని స్పష్టమైన అవగాహన కల్పించింది.ఈ వివరాలు అన్నీ విద్యార్థులు పూజిత, పద్మావతి, నేహా ప్రియాంక, శరణ్య, హారిక, సుస్మిత గ్రామస్థులకు తెలియచేశారు.

## పెసళ్లకు గరిష్ట ధర రావడం పట్ల హర్షం



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో పెసళ్లకు క్వింటాల్ 9188 రూపాయలు ధర పలకడం పట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.బుధవారం మార్కెట్ లో నాణ్యమైన పెసళ్లు తీసుకొని వచ్చిన మహ్మదాపురం గ్రామ మహిళా రైతు గుండు ఉమ సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో క్వింటాల్ కు రూ.9188 ధరకు కొనుగోలు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మంచి క్వాలిటీ ఉన్నటువంటి ధాన్యం, అపరాలు తీసుకొని వచ్చి మార్కెట్ లో ప్రభుత్వం నిర్ణయించిన కనీసం మద్దతు ధర పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ సెక్రటరీ ముకర్రం, మార్కెట్ డైరెక్టర్లు ధరావత్ వీరన్న నాయక్, ఉప్పల సత్యనారాయణ, మాడుగుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# దేవీ నవరాత్రుల్లో భాగంగా మహా అన్న ప్రసాద వితరణ..




మిర్యాలగూడ సెప్టెంబర్ 24 ( జనం సాక్షి) మిర్యాలగూడ పట్టణంలోని అశోక్ నగర్ లో శరన్నవరాత్రుల్లో భాగంగా మూడో రోజు బుధవారం దుర్గామాత అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా చిలుకూరు గణేష్ జ్యోతి దంపతులు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా చలువ పందిరిలో కొలువైన అమ్మవారికి భక్తిశ్రద్ధ లతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుమారు 500 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ ఆయు రారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలు కలగాలని, సృష్టి, స్థితి, లయకు కారణభూతమైన దుర్గమ్మ.. సమస్త జీవకోటికి ప్రాణాధారమైన ఆహారాన్ని అందించే దేవతగా శ్రీ అన్నపూర్ణదేవి అని అన్నారు. అన్నం.. జీవుల మనుగడకు ఆధారం. అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపమని అందుకే నా వంతుగా అమ్మవారి కృపతో కొందరికి అన్న ప్రసాద వితరణ చేసామన్నారు. అన్నపూర్ణదేవిని పూజిస్తే.. ఆకలి దప్పులు తదితర బాధలు ఉండవని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నూకల సాయి విమల్ రెడ్డి శ్రీధర్ నాగమణి కరుణాకర్ బండి అభిలాష్ ,లక్ష్మణ్ ,మల్లిగంటి కృష్ణ, ఆంజనేయులు, అశోక్ రెడ్డి సతీష్,బాలు తదితరులు పాల్గొన్నారు.




## నూతన గ్రామపంచాయతీ కార్యాలయం మంజూరు

**మునగాల, సెప్టెంబర్ 24(జనం సాక్షి):**
మండల పరిధిలోని సీతానగరం గ్రామానికి తెలంగాణ రాష్ట్ర సాగునీటి, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమంద ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో నూతన గ్రామపంచాయతీ కార్యాలయం మంజూరు చేయడం జరిగింది. అందులో భాగంగా బుధవారం ముగ్గు పోసి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునగాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జయపాల్ రెడ్డి, సీతానగరం గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు పల్లపు సతీష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి: పూస శ్రీనివాస్



భువనగిరి, సెప్టెంబర్ 24(జనం సాక్షి) ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూస శ్రీనివాస్ డిమాండ్ చేసారు.

భువనగిరి జిల్లా కేంద్రంలోని రహదారి భవనంలోనిర్వహించిన ఉద్యమకారుల సన్నాహక సమావేశంలో ఉద్యమకారులు పాల్గొని గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు 10 సంవత్సరాలుగా నెరవేర్చకుండా ప్రభుత్వం కొనసాగింది ప్రస్తుత ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉద్యమకారుల యొక్క ప్రధాన డిమాండ్ ఇందులో భాగంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు జిల్లా కేంద్రంలో ఉద్యమకారుల కాలనీలను ఏర్పాటు చేసి ప్రతి ఒక్క ఉద్యమకారుడు కి 250 గజాల జాగతో పాటు అందులో పక్కా ఇల్లును నిర్మించి ఇవ్వాలని ఉద్యమకారుల ఆకాంక్ష, అదేవిధంగా స్వాతంత్ర సమరయోధుల మాదిరిగా తెలంగాణ ఉద్యమకారులకు ప్రతి నెల తెలంగాణ ఉద్యమకారుల పెన్షన్ ని కనీసం 30,000 ఇవ్వడంతోపాటు ఉద్యమకారుల తదనంతరం వారసులు అయిన భర్త గాని భార్య గాని పెన్షన్ ని కొనసాగించాలి. ప్రతి ఉద్యమకారుడికి హెల్త్ కార్డును జారీ చేయాలి. అదేవిధంగా ప్రతి సంవత్సరం నిర్వహించబడే జాతీయ పర్వదినాలైనా స్వాతంత్ర దినోత్సవం గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉద్యమకారులను గౌరవించాలి. అని నేటి ఉద్యమకారుల సన్నాక సమావేశంలో సమావేశంలో ఉద్యమకారులంతా ముక్తకంఠంతో తీర్మానించడం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూస శ్రీనివాసు. మెరుగు మధు ఉద్యమకారుల జిల్లా కో కన్వీనర్ మరియు తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ కోడి మాల కృష్ణయ్య ఉద్యమకారులు మంతపురి వినోద్ కుమార్ ఊదరి బాల మల్లేష్ తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల రక్షణ చట్టాలకై బార్ కౌన్సిల్ ఎన్నికల పోటీ చేస్తాం

## లాయర్స్ ఫోరం అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి





ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర కార్యాలయం లో సమావేశమైన న్యాయవాదుల సమక్షంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అఖిలభారతీయ న్యాయవాద సంయుక్త ఆదిభక్త మంచ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్రి స్వామి మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రస్తుత యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన న్యాయవాదిగా లాయర్స్ పోరం పర్ సోషల్ జస్టిస్ మరియు అఖిలభారతీయ న్యాయవాద ఆదిభక్త మంచ్ సంస్థల నుంచి న్యాయవాదులకు రక్షణ చట్టాలు ఏర్పాటు చేయాలని, జూనియర్లకు 5000 ఉపకార వేతనాలు ఇవ్వాలని అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్నాము రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ న్యాయవాద సంఘాలు న్యాయవాదుల మద్దతుతో పోరాటాలు నిర్వహిస్తూ ఉన్నాము ప్రత్యేకంగా న్యాయవాదులకు రక్షణ చట్టాల ఏర్పాటు చేయాలని ఏకైక లక్ష్యంతో బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం ప్రతి న్యాయవాది 25 ఓట్లు వేసే అవకాశం ఉంది కాబట్టి మొదటి ప్రాధాన్యత ఓటు నాకు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే న్యాయవాదుల సమస్యలు పరిష్కరించడం కోసం కృషి చేస్తానని నర్రి స్వామి తెలియజేశారు.



# పుస్తకాల ఆవిష్కరణ

సూర్యాపేట(జనంసాక్షి): ఓం శ్రీ వాసవి లిఖిత జపములో భక్తులు భాగస్వామ్యం కావాలని శ్రీవాసవి మాత సేవా సమితి సూర్యాపేట జిల్లా వ్యవస్థాపకులు ఈగ దయాకర్ గుప్త తెలిపారుబుధవారం జిల్లా కేంద్రంలోని శ్రీభగవద్గీత మందిరంలో ఓం శ్రీ వాసవి లిఖిత జపం పుస్తకాలను భగవద్గీత మందిరం నిర్వాహకులు మొరిశెట్టి రామ్మూర్తితో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు.విశ్వశాంతి, అందరికి ఆరోగ్యం, వ్యాపార అభివృద్ధి కొరకు ఓం శ్రీ వాసవి లిఖిత జపం పుస్తకాలను భక్తులకు ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు.

పెనుగొండ శ్రీవాసవి శాంతి ధామం దేవస్థానం పీఠాధిపతి శ్రీప్రజ్ఞానంద సరస్వతి బాలస్వామీజీ వారి ఆశీర్వాదంతో ఈ పుస్తకాలను అందజేస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు విశేషమైన నవరాత్రుల సందర్భంగా శ్రీవాసవి మాతకు అభిషేకం, పారాయణం నిర్వహించి అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.ఈ కార్యక్రమంలో సభ్యులు కమటాల వెంకటేశ్వర్లు, ఈగా విజయలక్ష్మి, మిర్యాల కవిత, తేడ్ల పల్లవి, బొల్లం సంతోషి, కంచర్ల లీలమ్మ, కక్కిరేణి పద్మ, ఇమ్మడి పద్మ, కోటగిరి సూర్య కళ, బెలిదే సంధ్య,తల్లాడ రమా కుమారి, సోమేశ్వరి, గుండా సువర్ణ, యామా పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్ఎన్ఎల్ నుండి

# అద్భుతమైన ఆఫర్లు!

## 299/- కే ఇంటర్నెట్, టీవీ చానళ్లు మరియు ఉచిత కాల్స్ సబ్ డివిజనల్ ఇంజనీర్ మధుకర్




**భువనగిరి, సెప్టెంబర్ 24 (జనం సాక్షి):** కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ బీ ఎస్ ఎన్ ఎల్ నుండి ఇంటర్నెట్ మరియు టీవీ వినియోగదారులకు అతి తక్కువ ధరలో ఆకర్షణీయమైన ఫైబర్ ప్లాన్స్ విడుదల చేసిందని యాదాద్రి భువనగిరి జిల్లా సబ్ డివిజనల్ ఇంజనీర్ గూడ మధుకర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిజిటల్ భారత్ లో భాగంగా, వినియోగదారులకు ఇంటర్నెట్, టీవీ చానెల్స్ మరియు ల్యాండ్ లైన్ ఫోన్ ను కేవలం నెలకు ?299/-కే అందచేస్తున్నట్లు తెలిపారు. దీంట్లో 460 టీవీ దానెళ్లు, తెలుగు టీవీ చానెళ్లు, 20ఎంబి పి ఎస్ ఇంటర్నెట్ 500జీబీ డేటా మరియు ఉచిత అన్లిమిటెడ్ కాల్స్ కూడా అందచేస్తున్నట్లు తెలిపారు.

వీటితో పాటు 9 ఓటి టి లు కల మరొక ప్లాన్ ?399/- కే అందుబాటులో ఉందని తెలిపారు. బీఎస్ ఎన్ ఎల్ కనెక్షన్ పూర్తిగా సురక్షిత మైనదని పేర్కొంటూ, 6 నెలలు మరియు వార్షిక ప్లాన్స్ కూడా అవసరాలకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నల్గొండ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో ఓ ఎల్ టీ లు ఏర్పాటు చేశామని, గ్రామీణ ప్రాంతాల్లో బీఎస్ ఎన్ ఎల్ ఫ్రాంచైజీ కోసం లోకల్ కేబుల్ ఆపరేటర్లు తమను సంప్రదించవచ్చని తెలిపారు. తక్కువ ధరకే అన్ని సౌకర్యాలు కలిపి వున్న బీఎస్ ఎన్ ఎల్ కనెక్షన్స్ ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని,మరిన్ని వివరాలకు దగ్గర లో ఉన్న బీఎస్ ఎన్ ఎల్ కస్టమర్ సర్వీస్ సెంటర్ లేదా 1800 4444 ను సంప్రదించవచ్చని తెలిపారు.



# అంగన్వాడీ సెంటర్ లో పోషకఆహారంపై అవగాహన కార్యక్రమం

**చింతలపాలెం (జనంసాక్షి)**

పోషణమాసం కార్యక్రమంలో భాగంగా చింతలపాలెం మండలం, దొండపాడు గ్రామ పంచాయతీ పరిధిలో దొండపాడు6 అంగన్వాడీ సెంటర్ లో పోషకఆహారం ముర్రుపాలు (IYCF) ప్రాముఖ్యత గురించి తెలియచేయడము జరిగింది. గర్భిణీలకు శ్రీమంతాలు, ప్రతిజ్ఞ నిర్వహించడము జరిగింది.తదుపరి బతుకమ్మ సంబరాల వేడుకలు నిర్వహిం చడము జరిగింది.ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ వారి స్వస్థనారి సశక్త కుటుంబం (ఆరోగ్య మహిళా శక్తి వంతమైన కుటుంబం కార్యక్రమం)కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సైదులు, ICDS సూపర్ వైజర,MLHP Sk. ఆశా,అంగన్వాడీ టీచర్స్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి

# పేద ప్రజలకు వరంలాంటిది

**మర్రిగూడ, సెప్టెంబర్ 24( జనం సాక్షి ):** ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరంలాంటిదని విద్యార్థి ఉద్యమ నాయకుడు మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు అన్నారు. ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గ శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిపారసు తో దామెర భీమనపల్లి గ్రామానికి చెందిన సిరికొండ వెంకటయ్య కు 16000. పెంటి నర్సింహా లకు 30,000 ముఖ్యమంత్రి సహాయనిది క్రింద చెక్కులు మంజూరు అయిన చెక్కులను బుధవారం మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు లబ్దిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరంలాంటిదిఅని ఎవరైనా అర్హులై ఉంటే సి,ఎమ్,ఆర్,ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో నడిమింటి శ్రీను, మునగాల నాగిరెడ్డి, సిరగోని రవి, మునుగాల వెంకటరెడ్డి, నడిమింటి రవి, కడారి యాదయ్య, చిలివేరు సైదులు, సిరికొండ వెంకటయ్య, సిలివేరు గిరి, సిరగోని వెంకటయ్య, కడారి పెద్దయ్య, జంపాల రాజు, ఐతరాజు రాములు, సిరికొండ సత్తయ్య, సిరగోని శంకర్, దోటి నరసింహ, సిరగోని సత్తయ్య, సిరికొండ శ్రీను, చాపల లక్ష్మయ్య, సిరగోని లక్ష్మయ్య, పెంటి నర్సింహా, సిరికొండ మహేష్, కన్నెబోయిన యాదయ్య, సిరగోని నరేష్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# వార్డ్ ఆఫీసర్లకు ఘనంగా వీడ్కోలు



**హాలియా, సెప్టెంబర్ 24 జనంసాక్షి :** హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపాలిటీలో వార్డ్ ఆఫీసర్లుగా విధులు నిర్వహించిన తొమ్మిది మంది అధికారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇటీవల రెవెన్యూ శాఖలో జీపీవో లు గా బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా బుధవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వార్డ్ ఆఫీసర్లు తమ మున్సిపాలిటీలో సేవా కాలం గురించి అనుభవాలను పంచుకున్నారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ ఎం. రామదుర్గారెడ్డి మాట్లాడుతూ వార్డ్ ఆఫీసర్లుగా హాలియా మున్సిపాలిటీలో చూపిన కృషి, నిబద్ధతను ప్రశంసించారు. అలాగే, రెవెన్యూ శాఖలో కొత్త పదవిలో కూడా సమర్థవంతంగా విధులు నిర్వహించి మరింత ఉన్నత స్థానాలను సాధించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, సీనియర్ అసిస్టెంట్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం రిలీవ్ అయిన వార్డ్ ఆఫీసర్లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు.